కాంగ్రెస్‌కు జై కొట్టిన 'జనగామ'



జనగామ: ఓట్ల లెక్కింపు కేంద్రంలో కాంగ్రెస్ యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, ఏజెంట్లు



జనగామ: ఆర్వో నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న చామల కిరణ్ కుమార్‌రెడ్డి

- 32వేలకు పైగా మెజార్టీ
- నోటాకు 730 ఓట్లు
- ప్రతీ రౌండ్‌లో కాంగ్రెస్‌దే పైచేయి
- ఫలించిన 'కొమ్మూరి' స్ట్రాటజీ
- అసెంబ్లీ కంటే బీజేపీకి పెరిగిన ఓట్ల శాతం

జనగామ: పార్లమెంట్ ఎన్నికల్లో జనగామ ప్రజలు కాంగ్రెస్‌కు జై కొట్టారు. 32వేల పై చిలుకు మెజార్టీ కట్టబెట్టి... సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమ పాలన ఆశీర్వదిస్తూ... డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి అండగా నిలిచారు. గత నెల 13వ తేదీన జరిగిన పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జనగామ నియోజకవర్గంలో 2,42,771 ఓట్లు ఉండగా, పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలుపుకుని 1,82,703 ఓట్లు పోలయ్యాయి. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అరోరా ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు జరిగింది. ఇందులో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం 43,844, కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి 76,032, బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ 44,797, నోటా 730, కాంగ్రెస్ మెజార్టీ 32 వేల పైచిలుకు పోస్టల్‌తో కలుపుకుని రాగా, 18,030 ఓట్లు సీపీఎంతో సహా ఇతర పార్టీలకు వచ్చాయి.

ప్రతీ రౌండ్‌లో కాంగ్రెస్‌దే పైచేయి..

అరోరా ఇంజనీరింగ్ కళాశాలలోని ఏ–204 హాల్లో 14 టేబుల్స్‌పై 20 రౌండ్ల వారీగా జనగామ నియోజకవర్గానికి 8 మండలాలకు సంబంధించిన ఓట్లు లెక్కించారు. 12 రౌండ్లలో బీఆర్ఎస్ రెండో స్థానంలో ఉండగా...7 సార్లు బీజేపీ ద్వితీయ స్థానానికి పోటీ పడింది. ఇందులో 18వ రౌండ్‌లో బీజేపీ 811 ఓట్ల లీడ్ సాధించింది. కాంగ్రెస్ 3వ రౌండ్‌లో 1,380 ఓట్లు, 6లో 1,746, 7లో 1,778, 8లో 1,509, 12,13,17లో 2వేల పైచిలుకు, 15వ రౌండ్‌లో 1,565 ఓట్ల భారీ మెజార్టీ సాధించింది. గతంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి ఎంపీగా పోటీ చేసిన సమయంలో వచ్చిన మెజార్టీ ప్రస్తుతం చామల కిరణ్ కుమార్‌రెడ్డికి దక్కింది.

ఫలించిన కొమ్మూరి స్ట్రాటజీ..

పార్లమెంట్ ఎన్నికల్లో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఆయన కుమారుడు, స్టేట్ యూత్ లీడర్ ప్రశాంత్‌రెడ్డి 8 మండలాల నేతలు, కేడర్‌ను కలుపుకుని సమన్వయం చేయడంలో సఫలీకృతులయ్యారు. చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా తండ్రీ కొడుకులు, కేడర్ స్ట్రాటజీ భారీ మెజార్టీ వచ్చేలా చేసింది. చామల కిరణ్ కుమార్‌రెడ్డికి 32వేల పైచిలుకు మెజార్టీ రావడంతో పార్టీ శ్రేణులు సంబురాల్లో మునిగిపోయారు.

చామలకు 2.29 లక్షల మెజార్టీ..

భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి సమీప బీజేపీ ప్రత్యర్థి బూర నర్సయ్య గౌడ్‌పై 2,29,170 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించారు. కాంగ్రెస్‌కు 6,29,143, బీజేపీకి 4,06,973, బీఆర్ఎస్‌కు 2,56,187 ఓట్లు పోలయ్యాయి.

భువనగిరి పార్లమెంట్ పరిధి జనగామ నియోజకవర్గ పరిధిలో పార్టీల వారిగా వచ్చిన ఓట్లు..

రౌండ్	బీఆర్ఎస్	కాంగ్రెస్	బీజేపీ	నోటా	మెజార్టీ (కాంగ్రెస్ లీడ్)
01	2,777	3,638	2,591	31	861
02	2,945	3,849	2,307	34	904
03	2,415	3,867	2,487	42	1,380
04	2,426	3,299	2,280	31	873
05	3,013	3,398	2,144	34	385
06	2,087	3,833	1,638	31	1,746
07	2,427	4,205	1,854	46	1,778
08	2,173	3,733	2,224	13	1,509
09	2,314	3,539	2,631	31	908
10	2,219	3,523	1,881	29	1,304
11	2,181	3,105	1,247	22	834
12	2,211	4,339	2,085	29	2,128
13	2,401	4,553	1,648	38	2,152
14	1,989	3,149	1,721	20	1,160
15	2,115	3,680	1,627	90	1,565
16	1,990	3,905	2002	38	1,903
17	1,625	4,727	2,621	32	2,106
18	1,567	3,179	3,990	59	811 (బీజేపీ లీడ్)
19	1,290	4,667	3,281	39	1,386
20	1,679	3,934	2,538	41	1,396

నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల వివరాలు..

జనగామ అర్బన్: జనగామ పట్టణ పరిధిలో 43 కేంద్రాలున్నాయి. 231 నుంచి 273 వరకు ఉన్నాయి.

జనగామ మండలం: జనగామ మండలంలో 42, ఒక అదనపు (213/ఎ) పోలింగ్ కేంద్రాలున్నాయి. 180 నుంచి 188 వరకు, 202 నుంచి 230 వరకు, 274 నుంచి 277 వరకు ఉన్నాయి.

బచ్చన్నపేట: మండలంలో 47 పోలింగ్ బూతులు ఉన్నాయి. పీఎస్ నెంబర్ 61 నుంచి 66 వరకు, 107 నుంచి 134 వరకు, 189 నుంచి 201 వరకు ఉన్నాయి.

నర్మెట్ట: మండలంలో 22 పోలింగ్ కేంద్రాలున్నాయి. 135 నుంచి 140 వరకు, 164 నుంచి 179 వరకు ఉన్నాయి.

తరిగొప్పుల: తరిగొప్పుల మండలంలో 21 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఇందులో పీఎస్ నెంబర్ 141, 142, 143, 146 నుంచి 163 వరకు ఉన్నాయి.

చేర్యాల: చేర్యాలలో 49 పోలింగ్ కేంద్రాలున్నాయి. 1 నుంచి 5, 20, 24 నుంచి 28, 30 నుంచి 60 వరకు, 67 నుంచి 73 వరకు పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

దూళ్మిట్ట: మండలంలో 14 పోలింగ్ కేంద్రాలున్నాయి. పీఎస్ నెంబర్ 29, 85 నుంచి 95 వరకు, 144, 145 కేంద్రాలు ఏర్పాటు చేశారు..

కొమురవెల్లి: మండలంలో 18 కేంద్రాలు ఉన్నాయి. 6 నుంచి 19 వరకు, 21, 22, 23 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

మద్దూరు: మద్దూరు మండలంలో 22 పీఎస్‌లు ఉన్నాయి. 74 నుంచి 84 వరకు, 96 నుంచి 106 వరకు ఉన్నాయి.

క్లుప్తంగా

'చామల'ను కలిసిన ఎర్రమల్ల, వేమెళ్ల



జనగామ: భువనగిరి ఎంపీగా భారీ మెజార్టీతో విజయం సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని మంగళవారం మాజీ మున్సిపల్, మార్కెట్ చైర్మన్లు ఎర్రమల్ల సుధాకర్, వేమెళ్ల సత్యనారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనను సత్కరించి స్వీట్లు తినిపించారు. తన గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా చామల కృతజ్ఞతలు తెలిపినట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా వారి వెంట మాజీ ఎంపీపీ గోవర్దన్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

ఘన్‌పూర్ నియోజకవర్గంలో 54,425 ఓట్ల మెజార్టీ

స్టేషన్‌ఘన్‌పూర్: వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ కడియం కావ్యకు వరంగల్ లోక్‌సభ పరిధిలోని మిగిలిన నియోజవకర్గాల కంటే మెజార్టీ అందించారు. కాంగ్రెస్ పార్టీ హవా, కడియం శ్రీహరి చరిష్మా, ఘన్‌పూర్ నియోజకవర్గంతో కడియం శ్రీహరికి ఉన్న రాజకీయ అనుబంధంతో 54,425 ఓట్ల మెజార్టీ వచ్చింది. మొత్తం 18 రౌండ్లలో కౌంటింగ్ జరుగగా ప్రతీ రౌండ్‌లోనూ కావ్య ఆధిక్యం కనిపించారు. కాగా అధిక మెజార్టీ రావడంపై ఘన్‌పూర్ నియోజవకర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కావ్యకు తగ్గిన ఓట్లు.. పెరిగిన మెజార్టీ

స్టేషన్‌ఘన్‌పూర్: వరంగల్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీ వచ్చినా అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే కడియం శ్రీహరి కన్నా ఓట్లు తక్కువగా వచ్చాయి. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి, కాంగ్రెస్ నుంచి సింగపురం ఇందిర పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో శ్రీహరికి లక్షకు పై చిలుకు, ఇందిరకు దాదాపు 94వేల ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి 7,772 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రస్తుత ఎన్నికల్లో ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి నాడు తండ్రికి వచ్చినన్ని ఓట్లు కుమార్తెకు రాకపోయినా మెజార్టీ మాత్రం పెరిగింది. కావ్యకు మొత్తంగా 5,75,566 ఓట్లు రాగా అందులో ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి 98,145 ఓట్లు రావడం జరిగింది. నాడు ప్రత్యర్థులైన కడియం శ్రీహరి, ఇందిర ప్రస్తుతం ఒకే పార్టీలో ఉన్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికల కన్నా తక్కువ ఓట్లు రావడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

జనగామలో టీడీపీ నాయకుల వేడుకలు



జనగామ: ఏపీలో టీడీపీ విజయంతో జిల్లా కేంద్రం ఆర్టీసీ చౌరస్తాలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామిని హరీశ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఏపీ విజయంతో తెలంగాణలో కూడా పార్టీ అభివృద్ధికి కంకణ బద్దులై పనిచేస్తామని హరీశ్ తెలిపారు.

యువతిని మోసగించిన వ్యక్తి అరెస్ట్

కొడకండ్ల: మండలానికి చెందిన యువతిని ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వరంగల్‌కు చెందిన పుల్లూరు గోవింద రాజ్‌ను మంగళవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు పాలకుర్తి సీఐ గంట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ ఆడపిల్లలను ప్రేమ పేరుతో మోసం చేసే వారిపై పీడీ యాక్టు కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సై బండి శ్రావణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ

చిల్పూరు: చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి సన్నిధిలో మంగళవారం భక్తజనసందోహం నడుమ అష్టదళ పాద పద్మారాధన పూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో 108 బంగారు పుష్పాలు, వెండి పాదపద్మంతో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. సిబ్బంది రమేష్, వీరన్న, మల్లికార్జున్, లక్ష్మి, స్వరూప, కృష్ణ, మహేష్, హరిశంకర్, రాజేష్, విశాల్, శేఖర్, అజయ్, రాములు, వసంత పాల్గొన్నారు.

ఓటరు దేవుళ్లకు కృతజ్ఞతలు

- జనగామ నుంచి కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ
- డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



జనగామ: పార్లమెంట్ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ ఇచ్చిన ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నామని డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీగా భారీ విజయంతో గెలుపొందిన చామల కిరణ్ కుమార్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ ఎంపీ ఎన్నికల్లో ప్రజలు ప్రధానిగా రాహుల్‌ను కోరుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పాలనకు జై కొట్టారన్నారు. కేడర్ కృషితో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్‌కు మెజార్టీ వచ్చిందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి తన చివరి రక్తపు బొట్టు వరకు పని చేస్తూ, ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. నియోజకవర్గంలో కష్టపడిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, భవిష్యత్‌లో ఎవరి హోదాలను బట్టి వారికి గౌరవం దక్కుతుందన్నారు. ఆయన వెంట యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, నాయకులు మేడ శ్రీనివాస్, బనుక శివరాజ్‌యాదవ్, కొమ్ము నర్సింగారావు తదితరులు ఉన్నారు.

కడియం కావ్యకు ఎమ్మెల్యే అభినందనలు



పాలకుర్తి టౌన్/పాలకుర్తి: పార్లమెంట్ నియోజకవర్గంలో భారీ మెజార్టీ సాధించిన డాక్టర్ కావ్యకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు అభినందనలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం తరఫున కావ్య గెలుపునకు శ్రమించిన నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కుమారస్వామి తదితర నాయకులు ఉన్నారు.

వృత్తి పరిరక్షణకు పాటుపడాలి

- గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దేవరుప్పుల: గ్రామీణ ప్రాంతాల్లో నిత్యం ప్రజారోగ్య పరిరక్షణకు ప్రథమ చికిత్స చేసే ఆర్ఎంపీ, పీఎంపీల వైద్యవృత్తి పరిరక్షణకు ప్రభుత్వం పాటుపడాలని జీవైఎస్ (ఆర్ఎంపీ, పీఎంపీ) జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఈ నెల 6న కలెక్టరేట్ వద్ద గ్రామీణ వైద్యులపై టీఎస్ఎంసీ పేరుతో దాడులను నిరసిస్తూ తలపెట్టిన బతుకు భరోసా రిలే నిరహార దీక్ష వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో సుమారు 800 వందల మంది ఆర్ఎంపీ, పీఎంపీ ప్రథమ చికిత్స చేసి ప్రజల ప్రాణాలు కాపాడుతున్న తమ బతుకుకు భరోసా లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 16 వరకు కొనసాగే రిలే నిరాహారదీక్షలకు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంతన రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంగ రామకృష్ణ, మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు మేకపోతుల వెంకటేశ్వర్లు, గుండు సుధాకర్, కోశాధికారి తీగల సత్యనారాయణ, సభ్యులు కర్రె శ్రీశైలం, ప్రభాకర్, కొంగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలుంటే సంప్రదించండి

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్ పరిధిలో విద్యుత్ పరమైన ఏ సమస్యలున్నా ఎఫ్ఓసీలను గాని, ఏఈలను గాని సంప్రదించాలని ట్రాన్స్‌కో ఘన్‌పూర్ డీఈ హుస్సేన్‌నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ పరమైన అత్యవసర పరిస్థితులు, ఫ్యూజ్ ఆగిపోవడం, విద్యుత్ సరఫరా సమస్యలు తదితర సమస్యలుంటే ఎఫ్ఓసీలు, ఏఈలను ఫోన్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు. స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్ పరిధిలో 9491075085, 9440811381, శివునిపల్లిలో 7793904957, 7901628352, రాజవరం 9491075094, 9440811382, జఫర్‌గఢ్ 7382633909, 9440811386, పాలకుర్తి టౌన్ 9491075081, 9440811385, పాలకుర్తి రూరల్ 7901097165, 8331017515, కొడకండ్ల 9491075157, 9440814104 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

హస్తం శ్రేణుల సంబురాలు

వరంగల్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య భారీ మెజార్టీతో గెలుపొందడంతో మంగళవారం ఆయా గ్రామాల్లో హస్తం శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా పేల్చి జై కాంగ్రెస్, జై కావ్య అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

–సాక్షి నెట్‌వర్క్



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



పాలకుర్తిలో..



దేవరుప్పులలో..



కొడకండ్లలో..



చిల్పూరు: పల్లగుట్టలో..



జఫర్‌గఢ్: తిడుగులో..



లింగాలఘణపురంలో..

కాంగ్రెస్ నాయకుల హర్షం



జనగామ: ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబురాలు చేసుకుంటున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్: పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడంతో హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ నాయకులు మంగళవారం సంబురాలు చేసుకున్నారు. బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై విశ్వాసంతో ఎంపీగా కిరణ్‌కుమార్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించడంలో ముందుంటామని అన్నారు. ఎన్నికల్లో పని చేసిన కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



బండనాగారంలో..



బచ్చన్నపేట: సంబురాలు చేసుకుంటున్న నాయకులు



తరిగొప్పుల: సంబురాల్లో నాయకులు



నర్మెటలో..

బీజేపీకి పెరిగిన ఆదరణ

బచ్చన్నపేట: రాష్ట్రంలో బీజేపీ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరిగిందని, ఇందుకు నిదర్శనమే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో ధీటుగా సీట్లు సాధించినదని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో ప్రజలు అనూహ్య రీతిలో బీజేపీ విశ్వాసం చూపించారని అన్నారు. దేశంలో ప్రధాని మోదీ ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మకం, విశ్వాసం ప్రజల్లో కలిగిందన్నారు. అందుకే ఓటర్లు కాషాయం పార్టీకి బ్రహ్మరథం పట్టారని అన్నారు. ఆదరించిన ప్రజల సంక్షేమం కోసం పార్టీ పని చేస్తుందన్నారు. మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్‌రెడ్డి, నాయకులు సద్ది సోమిరెడ్డి, దొంతుల చెంద్రమౌళి, కూరెళ్ల వెంకట్‌రెడ్డి, పెండెం నాగేష్, చిరంజీవి, గద్ద రాజు, బంగారు మహేష్, జూకంటి గణేష్, శ్రీనివాస్, రామయ్య పాల్గొన్నారు.

బీజేపీ విజయోత్సవాలు

రఘునాథపల్లి/నర్మెట/పాలకుర్తి: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ సీట్లు సాధించడంపై రఘునాథపల్లి, నర్మెట, పాలకుర్తి మండల కేంద్రాల్లో మంగళవారం నాయకులు విజయోత్సవాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.



రఘునాథపల్లి: సంబురాల్లో నాయకులు



నర్మెటలో..



పాలకుర్తిలో..

ముగిసిన సరోజినీదేవి అంత్యక్రియలు

- జైలు ఎస్కార్ట్ పహారాలో రాధాకిషన్‌రావు



చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన రిటైర్డ్ టాస్క్‌ఫోర్స్ డీసీపీ (ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు పొట్లపల్లి రాధాకిషన్‌రావు తల్లి సరోజినీదేవి (98) అంత్యక్రియలు మంగళవారం ముగిశాయి. సోమవారం సాయంత్రం మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో కరీంనగర్ నుంచి అదేరోజు రాత్రి తల్లి మృతదేహంతో స్వగ్రామం చేరుకున్నారు. జైలు ఎస్కార్ట్ పోలీసుల పహారాలో మంగళవారం రాధాకిషన్‌రావు తన తల్లి దహన సంస్కారాలు పూర్తి చేశారు. అనంతరం 3 గంటల ప్రాంతంలో ఆయనను పోలీసులు తిరిగి జైలుకు తీసుకెళ్లారు.